

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్

STATE VISION

మంగళవారం 20-10-2026 పేజీలు : 16


## రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ప్రసాద్ మృతి



- పోలీస్ శాఖకు తీరని లోటు..
- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సంతాపం

మెదక్, అక్టోబర్ 19:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ): విధులకు హాజరయ్యేందుకు వస్తూ రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ప్రసాద్ మృతి చెందడం తీవ్ర విషాదకరమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు.

14 పేజీలో...

### టి.జి.పి.ఎస్.సి ఆన్‌లైన్ సీబీఆర్‌టీ పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి

- టి జి.పి ఎస్.సి .చైర్మన్ బుర్ర వెంకటేశం



మహబూబ్‌నగర్ : ఈ నెల 24, 26 తేదీల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.ఎస్.సి) నిర్వహించే అసిస్టెంట్ సైంటిస్ట్ గ్రేడ్-II, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) నియామక పరీక్షలను తొలిసారిగా ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సి.బి.ఆర్.టి) విధానంలో నిర్వహిస్తున్నందున, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం జిల్లా కలెక్టర్లను

13 పేజీలో...



## "సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ"

**- మంత్రి వివేక్ వెంకటస్వామి**

మందమర్రి, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది,సూపర్ బజార్,సింగరేణి ఠాగూర్ స్టేడియంలో జరిగిన బతుకమ్మ సంబరాలలో మంత్రి వివేక్,సతీమణి సరోజ

9 పేజీలో...

# తాళ్లపేటలో ఉద్రిక్తత

### ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే వర్గీయులు ఘర్షణ-తోపులాట



దండేపల్లి: దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బతుకమ్మ సంబరాలు జరుపుకోవాల్సిన పండుగ పూట కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే వర్గీయులు పరస్పరం బాహాబాహీకి దిగడం స్థానికంగా కలకలం రేపింది. ఇరువర్గాల మధ్య చెలరేగిన వివాదం పెద్ద కొట్లాటకు దారితీసింది.

4 పేజీలో...

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

- చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

11 పేజీలో...

## హైదరాబాద్ పరిధిలో భారీగా ఎస్ఐల

# బదిలీలు

- హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీలు
- అన్ని విభాగాల పరిధిలో భారీ మార్పులు
- ఎక్కువ కాలం ఒకే చోట పనిచేసిన వారికి స్థాన చలనం
- బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సిపి సజ్జనార్ ఆదేశాలు

12 పేజీలో...



## పందిల్ల గ్రామంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

### -బతుకమ్మ ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పందిల్ల గ్రామంలో ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున తంగేడు చామంతి గునుగు తిరక్క పూలతో అందంగా పెద్దపెద్ద బతుకమ్మలు పేర్చి చెరువు కట్టకు బయలుదేరి,బతుకమ్మ ఆటపాటలు, కోలాటఆటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పందిల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ తోడేటి రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రతి కాలనీలో పారిశుద్ధ్య పనులు బ్లీచింగ్ పౌడర్ చల్లారు.వార్డులలో గల రోడ్లపై మరియు బతుకమ్మ ఘాట్ వద్ద గుంతలు లేకుండా మొరం నింపి బతుకమ్మ ఆడే మహిళలకు ఇబ్బందులు లేకుండా చదును చేయించారు. వీధిలైట్లు ఏర్పాటు చేయడం బతుకమ్మ ఘాట్ వద్ద లైటింగ్ త్రాగునీటి సౌకర్యం కల్పించారు.బతుకమ్మ నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు.అనంతరం సర్పంచ్ తోడి రమేష్ మాట్లాడుతూ ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసామని దీనికి సహకరించిన గ్రామపంచాయతీ సిబ్బంది, పాలకవర్గసభ్యులకు, కార్మికులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెద్ద మల్లారెడ్డిలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం




భిక్కనూర్ అక్టోబర్ 18 (విజన్ ఆంధ్ర ): భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జై భవాని కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జై భవాని ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదానం మహాదానమని, ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సేవాభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం దాతల సహకారంతోవిజయవంతం కావడానికి సహకరించిన జై భవాని కమిటీ సభ్యులకు, యువజన సంఘం సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# గ్రామాభివృద్ధే ధ్యేయంగా రోడ్డు భద్రతకు పెద్ద పీఠ

### - పంతులు నాయక్ తండ గ్రామ సర్పంచ్ చిన్నా నాయక్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 19 :గ్రామాభివృద్ధే మా ధ్యేయం రోడ్డు భద్రతకు పెద్దపీట అని సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులునాయక్ తండా గ్రామ సర్పంచ్ చిన్నా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

పంతుల తండ సర్పంచ్‌గా నా గ్రామపంచాయతీ సర్వతోముఖాభివృద్ధిలో భాగంగా,ప్రజలకు ప్రయాణం సులభతరంగా మరియు సౌకర్యవంతంగా ఉండాలనే ఉద్దేశంతో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా, గ్రామంలోని రోడ్లపై ఏర్పడిన గుంతల వల్ల ప్రయాణికులకు మరియు వాహనదారులకు కలుగుతున్న ఇబ్బందిని గుర్తించి,స్వయంగా తానే దగ్గరుండి రోడ్లపై ఉన్న గుంతలను పూడ్పించడం జరిగిందన్నారు.ప్రజల రవాణా సౌకర్యం కోసం, వారి ప్రాణాల రక్షణ కోసం నిరంతరం ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు సర్పంచ్ చిన్నా నాయక్ తెలిపారు.







# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేద కుటుంబాలకు భరోసా

### అర్హులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్, ఎంపీ బలరాం నాయక్

విజన్ ఆంధ్ర రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 19: పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ అన్నారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య



దాల్‌సింగ్, నీరుటి లక్ష్మీనారాయణ, బొల్లు రాజు, సాల్వాయి దిలీప్, గాడిపెల్లి చరణ్, మహబూబాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లంకొండ శ్రీనివాస్ గౌడ్, గూడూరు మండల అధ్యక్షుడు, మాజీ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న గౌడ్, ఎడ్ల రమేష్, స్థానిక కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి

### - రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ .

### - ప్రజావాణికి 67 పిర్యాదుల స్వీకరణ

మహబూబ్ నగర్ : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను రెవెన్యూ అదనపు కలెక్టర్ సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని అన్నారు.

ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, మహిళా ,శిశు సంక్షేమం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య,



గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 67 వినతులను అధికారులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఎ.నిర్మల, డి.ఆర్.డి.ఓ నర్సింహులు,, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో దసరా పండుగ జరుపుకోవాలని..

**- బిఆర్టీయూ మండల అధ్యక్షులు పేర్ల రమేష్**



కుకునూరుపల్లి, అక్టోబర్ 19,విజన్ ఆంధ్ర : విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని కుకునూరుపల్లి మండల బిఆర్టీయు అధ్యక్షులు పేర్ల రమేష్ ప్రజలకు, కార్మికులకు, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందం, ఐశ్వర్యం నింపాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని కోరుకున్నారు. ప్రజలందరూ ఐకమత్యంతో ముందుకు సాగుతూ, పండుగను కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పేర్ల రమేష్ ఆకాంక్షించారు.

# బీజేవైఎం సిద్ధిపేట జిల్లా సెక్రటరీగా సదానంద గౌడ్ నియామకం..



కుకునూరుపల్లి, అక్టోబర్ 19,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం)జిల్లా సెక్రటరీగా కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన సదానందగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన నియామకంపై గ్రామస్థులు, యువకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన సదానందగౌడ్ బీజేవైఎం సిద్దిపేట జిల్లా సెక్రటరీగా బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు. యువతను సంఘాటితం చేస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి, యువత సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# తోటపల్లి,గాంధీనగర్ మధ్య హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన మంత్రి పొన్నం

**- బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి**

**- మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 19 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి, గాంధీనగర్ మధ్య ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు రాత్రి వేళల్లో ప్రయాణించే ప్రజలకు,స్థానికులకు ఇబ్బందులు కలగకుండా వీధి దీపాల సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం లక్ష్యమని తెలిపారు. ప్రాంత అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అనంతరం తోటపల్లి గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మంత్రి పాల్గొని మహిళలతో కలిసి పండుగ వేడుకలను తిలకించారు. ఈ సందర్భంగా మహిళలకు, గ్రామ ప్రజలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలందరూ కుటుంబ సభ్యులతో



కలిసి ఆటపాటలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. మహిళలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా పండుగ జరుపుకోవాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు.

# అక్కన్నపేట మండల కేంద్రంలో బంజారా భవనం నిర్మించాలి

**- హుస్నాబాద్ కేంద్రంలో ఉన్న బంజారా భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి**

**- అక్కన్న పేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు బానోతు వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నంకు విజ్ఞప్తి**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 19 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో బంజారా భవనాన్ని కేటాయించాలని మరియు హుస్నాబాద్ లో ఉన్న బంజారా భవనం పూర్తి చేయాలని అక్కన్నపేట సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బానోతు వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో మండల సర్పంచ్ లు సోమవారం రోజున రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన తండాలు ఎక్కువ ఉన్న అక్కన్నపేట మండలంలో బంజారా సామాజిక వర్గ ప్రజలకు ఉపయోగపడేలా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహించుకోవడానికి బంజారాల చిరకాలవాంఛ కోరిక అయిన బంజారా భవన్ ను నిర్మించాలని,హుస్నాబాద్ లో నిర్మాణంలో ఉన్న బంజారా భవన్ ను త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా తండాల గ్రామ పంచాయతీలను మరింత అభివృద్ధి పథంలో నడపాలని ఇంకా కొన్ని తండాలలో రోడ్డు సౌకర్యం లేదని రోడ్లు మంజూరు చేయాలని,వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేయాలని తండాల అభివృద్ధికి పాటుపడాలని మంత్రిని కోరారు. అనంతరం అక్కన్నపేట మండల అభివృద్ధిపై మంత్రితో



చర్చించారు. సర్పంచ్ ల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండలం బంజారా సర్పంచ్ లు గుగులోతు తిరుపతి నాయక్,బి. ప్రమీల సోమా నాయక్,జి. శిలారాజలింగం, లావుడ్యా రాజు చిన్నా నాయక్,మాలోతు మనేమ్మ మోహన్ నాయక్,జే. సునీతరాజు నాయక్,జి. లకపతి నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బైక్ని శ్రీనివాస్,ఉప సర్పంచ్ వినోద్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షులు బిక్షపతి నాయక్, రవీందర్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మిమ్ముల్ని రక్షస్తుంది డా,, అబ్బాగోని

బాల్కొండ (నిజామాబాదు జిల్లా) విజన్ ఆంధ్ర (ఆర్. సి) అక్టోబర్ 19:- హైశీదవ ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మమే మిమ్ముల్ని రాక్షస్తుందని తెలంగాణ బి. సి.గ్రద్యూయేట్ ఫోరశీ ప్రోగ్రెస్ యూనియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ కార్యనిర్వాహ అధ్యక్షులు డా,,అబ్బగోని అశోక్ గౌడ్అన్నారు. నిజామాబాదు జిల్లా బాల్కొండ లో ఉన్న శ్రీ నిమి షంభ దేవి నవరాత్రి ఉత్స వాల్లో భాగంగ ఆదివారం సాయంత్రం ముఖ్య అతిథిగా హాజరై ప్రతేక పూజలో పాల్గొని భక్తుల్ని ఉద్దేశిస్తూ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పూర్వపు అల్లకొండ నేటి బాల్కొండ లో కొలువైన ఉన్న శ్రీ నిమిషంబ దేవి ఆలయం తొమ్మిది ఏతైనా. నల్ల రాల్ల కొండల చేత చుట్టబడి ఉందని,పూర్వం అల్లయ్య కొండయ్య సామ్రాజ్యంలో శ్రీ సోమ క్షత్రియులు శ్రీ నిమిషంబ దేవి పంచలోహ విగ్రహాన్ని 1059 బాల్కొండ కు తీసుక వచ్చి గోవిందయ్య వంశీయుల ద్వారా నిత్య నైవేద్య పూజలు జరిగినట్లు చరిత్ర చెబుతుందని అయన భక్తులకు వివరిస్తూనే కాల జ్ఞానీ శ్రీ పోతులూరి వీర బ్రహ్మంగారు కాల జ్ఞానంలో " కలికాల ప్రభావంతో " దొంగ బాబాలతో పాటు దొంగ సాధువులు పుట్టుక వస్తారని, ఆలయాల పేరుతో ఏ మాత్రం చరిత్ర లేని ఆలయాలు తెర మీదకు పుట్టుక వచ్చి " లేనిది ఉన్నట్లు కల్పితాలతో భక్తుల్ని అయో మయానికి గురి చేసే వాళ్లు ఎక్కువ అవుతారని, ఇందులో భాగంగానే ఇటీవల కాలంలో ఏమాత్రం చరిత్ర లేని ఆలయాల్లో అలంకరణ పేరుతో ఆఖర్షిస్తూ భక్తులు ఇచ్చే కానుకలతో " ప్రవేట్ బ్యాంకులు"గ మారి పోతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేస్తూనే ఒక సామెత ను వివరిస్తూ " ఓ భక్తురాలు ఇంట్లో ఉండే ఇంటి దైవాన్ని ఇంట్లోనే పెట్టుకొని దైవం కనపడటం లేదని ఊరూ ఊర తిరిగిందట " ఓ గొర్రె మందలో ఒక గొర్రె పరుగెత్తుకుంటూ వెళ్లి గోతిలో పడగానే గోర్లు వెనుక ముందు ఏది ఆలోచన చేయకుండా మిగతా గోర్లు కూడా గోతిలో పడి పోతున్నాయని అశోక్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేసారు. హైశీదవ సాంప్రదాయం ప్రకారం హిందూ మహిళా మణులు ఏదైనా ఆలయానికి వెళ్లే టప్పుడు నుదిటిన "టికిలి" బొట్టు కాకుండా కుంకుమ బొట్టు తో పాటు తల వెంట్రుకలు విరబూసి ఉంచకుండా " జడ కొప్పు " వేసుకొని హిందూ సాంప్ర దాయం ప్రకారం వస్త్రాలు దరిశీచి వెళ్లాలాలని,ఎట్టి పరిస్థుతుల్లో " మోడరన్ వస్త్రాలు " ధరించ రాదనీ భక్తులకు విజ్ఞప్తి చేసారు. ప్రత్యేక పూజాల సందర్భంగా ఆలయ సేవకులైన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు మాట్లాడుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో బాల్కొండలో వెలసిన శ్రీ నిమిషంబ దేవి ఆలయం అక్టోబర్ 2026 నాటికీ (967) సంవత్స రాలుగా నిత్య నైవేద్య పూజలు నేటికీ కొనసాగడం విశేషంగా ఉందని పైగా భారత దేశంలోనే 4 వ ఆలయంగా ప్రసిద్ధి చెందినదని,ఆలయ అభివృద్ధి పనుల కోసం కేవలం ఒళ్ళు వంచి " స్వశక్తి" తో సంపాదించిన డబ్బులనే ఆలయానికి విరాళాల రూపంలో తీసు కుంటున్నా మని, అంతేకానీ ప్రజల్ని దోచుకునే వారిలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసె వారి నుండి పైగా ప్రజల్ని, "తిమ్మిని బమ్మి – బమ్మిని తిమ్మి " చేసె రాజకీయ నాయకుల నుండి,విరాళాలు స్వీకరించడం లేదని నర్సింగ్ రావు స్పష్టం చేసారు. ప్రతేక పూజాల అనంతరం వివిధ జిల్లాల నుండి హాజరైన భక్తులు అమ్మవారికి ఓడిబియ్యాలతో పాటు కొబ్బరి కాయలకు ఎర్రటి వస్త్రాన్ని చుట్టి అమ్మవారిని స్మరించు కొని తమ కొరికేలు తీర్చాలని కోరుతూ" ముడుపులు "కట్టుకున్నారు. అనంతరం టోకెన్ నేం (82) నిజామాబాదు జిల్లా కేంద్రానికి చెందిన వశిష్ఠ మహాముని గోత్రం బి.దేవేందర్, వసుధ,బి. శ్రీవరుణ్, సాయి కీర్తి,బి. తరుణ్ బి.ప్రాసన్న కుటుంబం వారిచే అన్నదానం చేసారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనులకు చేయూతనిస్తున్న బి.దేవేందర్,బి.వెంకటే శ్వరరావు, బి. వెంకట గిరి, బి.కళావతి ప్రముఖులకు ఆలయ తరపున సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయానికి చెందిన అమ్మవారి సేవకులు బి గంగాధర్ డాక్టర్ పవన్ కుమార్,బి. సత్యనారా యణ సుత్రావే సంతోష్ కుమార్ బి వెంకటేశ్వర రావు,బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కుకునూరుపల్లి పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

కుకునూరుపల్లి, అక్టోబర్ 19,విజన్ ఆంధ్ర : సిద్దిపేట జిల్లా టీఎంపీఎస్ అధ్యక్షులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్ సోమవారం కుకునూరుపల్లి పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి, దుర్గా మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు ఈగ ప్రశాంత్, కోశాధికారి అన్నబోయిన బాలనర్సయ్య తో పాటు ఆలయ కమిటీ సభ్యులు చెంది శ్రీనివాస్ ముదిరాజ్‌ను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ ఇండ్ల కనకయ్య, కొంతం కరుణాకర్, ఈగ చంద్రం, కొంతం నాగరాజు, కొండయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ప్రముఖుల విజయదశమి శుభాకాంక్షలు

నిజామాబాద్, అక్టోబర్ 19 :( విజన్ ఆంధ్ర ) విజయ దశమి వేడుకను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతీ కార్యం విజయవంతం కావాలని అభిలషించారు. విజయ దశమి వేళ అన్ని వర్గాల వారు సుభిక్షంగా, సుఖ సంతోషాలతో జీవనాలు వెళ్లదీయాలని ఆకాంక్షించారు.

## ప్రజల రక్షణే లక్ష్యంగా ఆయుధ, వాహన పూజలు

విజన్ ఆంధ్ర రిపోర్టర్ మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 19: విజయదశమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఆయుధ, వాహన పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తన సతీమణి స్నేహా శబరీష్, ఐఎఎస్‌తో కలిసి పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయదశమి చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, గస్తీ, అత్యవసర సేవల్లో పోలీస్ వాహనాలను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సిబ్బందికి పిలుపునిచ్చారు.



# గ్రామ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి
- కలసికట్టుగా జాలిగామను అభివృద్ధి చేసుకుందాం
- సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్



గజ్వేల్ నియోజకవర్గం, 19 అక్టోబర్ 2026 : విజయదశమి (దసరా) పండగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మండలం, జాలిగామ గ్రామ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ గ్రామ సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన దసరా పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్ళ సునీత ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం పంచాయతీ పాలకవర్గం నిరంతరం శ్రమిస్తుందని తెలిపారు. మన జాలిగామ గ్రామాన్ని సిద్దిపేట జిల్లాలోనే ఒక 'ఆదర్శ గ్రామంగా' తీర్చిదిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరగడానికి, గ్రామం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లడానికి గ్రామ ప్రజలందరూ తమ పూర్తి సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా కోరారు. ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధుల కృషి కలసికట్టుగా ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, జాలిగామ అభివృద్ధికి ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.

# పోనకల్ గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

◆ ఆకట్టుకున్న రంగురంగుల అలంకరణ ,విద్యుత్ దీపాలు



జన్నారం, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : పోనకల్ గ్రామంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయా లకు ప్రతీకైన సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆదివారంరోజున జన్నారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపాన వున్న వాగు వద్ద పోనకల్ గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమే ష్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రకరకాల పూలతో ఏత్తైన పెద్ద బ తుకమ్మ తోపాటు రంగురంగుల తోరణాలు, విద్యు త్ దీపాల అలంకరణ, సౌండ్ సిస్టంతో ప్రాంగణం కళకళ లాడింది. మహిళలు, పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొని పెద్ద బతుకమ్మలను తీసుక వచ్చి బతుక మ్మ పాటలతో ఆనందంగా ఆడిపాడారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌ రవానికి ప్రతీక అని, తెలంగాణ సంస్కృతిని ప్రపం చానికి చాటిన గొప్ప పండుగ అని అన్నారు. సర్పం చ్ సుష్మ భూమేష్ ఆధ్వర్యంలో వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం సర్పం చ్ మాట్లాడుతూ గ్రామంలోని మహిళలందరినీ ఒకచోట చేర్చి ఐక్యతతో బతుక మ్మ వేడుకలు నిర్వహించామని, వేడుకలకు హాజ రై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉపసర్పంచ్ అప్పల జలపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీరా నందు నాయక్, పట్టణ అధ్యక్షుడు మంద రాజేష్, ప్రధాన కార్యదర్శి మాణిక్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ పసి ఉళ్ళ, మాజీ ఎంపిటిసి రియజోద్దీన్, మల్క లక్ష్మన్, వార్డు సభ్యుడు మోసిన్, రజాక్, హేమంత్ చారి, నర్సింగరావు, ఇమ్రాన్ తదితరులు ఉన్నా రు.

## తాళ్లపేటలో ఉద్రిక్తత..

### ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే వర్గీయులు ఘర్షణ-తోపులాట

దండేపల్లి: దండేపల్లి మండలంలోని తాళ్లపేటలో సద్దుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బతుకమ్మ సంబరాలు జరుపుకోవాల్సిన పండుగ పూట కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే వర్గీయులు పరస్పరం బాహాబాహీకి దిగడం స్థానికంగా కలకలం రేపింది. ఇరువర్గాల మధ్య చెలరేగిన వివాదం పెద్ద కొట్లాటకు దారితీసింది.

ఎలా జరిగిందంటే...?

తాళ్లపేటలో ఘనంగా జరుగుతున్న సద్దుల బతుకమ్మ వేడుకల్లో పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీకృష్ణ వర్గం, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు వర్గీయుల మధ్య టపాసుల వేసే విషయమై వాగ్వాదం జరిగి మాటామాటా పెరిగి చివరకు ఇరువర్గాల నాయకులు, కార్యకర్తలు పరస్పరం కొట్టుకున్నారు. పరిస్థితి అదుపు తప్పడంతో ఇరువర్గాల వారు కర్రలు పట్టుకుని ఒకరిపై ఒకరు దాడులకు దిగారు. పండుగ వేళ రోడ్డుపైనే రెండు వర్గాలు కొట్లాడుకోవడంతో అక్కడ తీవ్ర గందరగోళం, అయోమయం. భయాందోళన వాతావరణం నెలకొంది. విషయం తెలియగానే. అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ నేత జగన్ స్థానిక నేతలతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. స్థానిక సీఐ ఆకారణంగా గిరిజన మహిళా సర్పంచ్ కళావతి పై చేయి చేసుకున్నాడని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఆందోళన దిగారు. పోలీసుల హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సమాచారం అందుకున్న వెంటనే స్థానిక పోలీసులు భారీగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిస్థితి మరింత చేయి దాటకుండా ఇరువర్గాలను చెదరగొట్టారు. పోలీసుల జోక్యంతో ఉద్రిక్తత సద్దుమణిగింది. ఈ విషయమే ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నట్లు సమాచారం



## ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు

మందమర్రి, అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర): చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి,రాజా రమేష్,పట్టణ అధ్యక్షుడు కంభగొని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే సాయంత్రం జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి పాల్గొని సంప్రదాయ పద్ధతిలో ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడారు.

# గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు తీజ్ ఉత్సవాలు ప్రతీక

## - గిరిజన సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

భూపాలపల్లి అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర ) పట్టణం లో 19 వ వార్డుతో పాటు కుందూరు పల్లిలో రూరల్ మండలంలోని కమలాపూర్ గ్రామాల్లో గిరిజన సోదర సోదరీమణులు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తీజ్ ఉత్సవాల్లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సోదర సోదరీమణులకు తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలకు తీజ్ పండుగ ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. గిరిజన సోదర సోదరీమణులందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఇలాంటి పండుగలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. కుందూరు పల్లిలో రూ. 10 లక్షలతో నిధులు గిరిజన సోదరుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దేవాలయ నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు కూడా



ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. గిరిజనుల అభ్యున్నతికి, వారి సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారు ఈ సందర్భంగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గిరిజన సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలిపిన జుబేర్ పాషా




గజ్వేల్ నియోజకవర్గం, 19 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రభుత్వ మరియు అనధికారులకు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఏజెడ్ ఫౌండేషన్ చైర్మన్ జుబేర్ పాషా విజయదశమి (దసరా) పండుగ పురస్కరించుకుని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జుబేర్ పాషా మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగను ప్రజలందరూ సంతోషంగా, ఆధ్యాత్మిక చింతనతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. విజయదశమి పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని, దుర్గామాత దివ్య ఆశీస్సులతో గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు.

# గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక విజయదశమి
- మున్సిపల్ నిరంతరాభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలి
- కేసీఆర్ హయాంలో అభివృద్ధిలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం
- వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయి నర్సింగరావు




గజ్వేల్, 19 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర): విజయదశమి (దసరా) పండగను పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కళ్యాణ్ కార్ పద్మా బాయి నర్సింగరావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పర్వదినం సందర్భంగా పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో కూడా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ నిరంతరాభివృద్ధికి పట్టణ ప్రజలు మరియు ప్రభుత్వ అధికారులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. మహర్నవమి, విజయదశమి పండుగలను పట్టణ ప్రజలంతా ఆనందోత్సాహాల నడుమ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఫ్యూజన్ కంపెనీపై చర్చకు గ్రామసభ ఎందుకు వెనకడుగు?

భిక్కనూర్ అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర ) : భిక్కనూరులో చర్చనీయాంశంగా మారిన వ్యవహారం

గ్రామంలో ఫ్యూజన్ కంపెనీ విస్తరణతో పాటు ఆ కంపెనీకి సంబంధించిన పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేయాలని కోరుతూ సుమారు 80 మంది యువకులు సంతకాల సేకరణ చేపట్టి, ప్రత్యేక గ్రామసభ నిర్వహించాలని గ్రామపంచాయతీకి వినతిపత్రం సమర్పించారు. అయితే ఇంతమంది యువత ముందుకొచ్చి ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశంపై చర్చించాలని కోరినా ప్రత్యేక గ్రామసభ నిర్వహణకు పాలకవర్గం ముందుకు రాకపోవడం ఇప్పుడు గ్రామంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది.

- ప్రత్యేక గ్రామసభ అడిగితే.. సాధారణ సభలో చర్చిస్తామంటారా?

ఫ్యూజన్ కంపెనీ విస్తరణకు సంబంధించిన అంశంపై ప్రత్యేకంగా చర్చించి కంపెనీ వివరాలను ప్రజలకు తెలియజేయాలని యువత కోరుతుండగా.. ప్రత్యేక గ్రామసభ నిర్వహించకుండా రెండు నెలలకోసారి జరిగే సాధారణ గ్రామసభలోనే ఈ అంశాన్ని చర్చిద్దామనే ధోరణి ప్రదర్శిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజలకు సంబంధించిన కీలక అంశంపై ప్రత్యేకంగా చర్చించాలన్న డిమాండ్‌ను ఇలా వాయిదా వేయడం వెనుక కారణాలేమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

కంపెనీ విస్తరణకు సంబంధించిన వివరాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వడంలో అభ్యంతరమేమిటి? యువత లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు పాలకవర్గం ఎందుకు వెనుకాడుతోంది? ప్రత్యేక గ్రామసభ నిర్వహిస్తే ప్రజల ముందు ఏ విషయాలు చర్చకు వస్తాయన్న భయమా? లేక ఇది కేవలం పరిపాలనా పరమైన నిర్ణయమా? అనే సందేహాలు గ్రామస్థుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే, పాలకవర్గం వైఖరికి అసలు కారణమేమిటో అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది.

యువతకు ఉన్న ప్రజాస్వామ్య హక్కును తక్కువగా చూడొద్దు!

గ్రామంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయాలు, పరిశ్రమల విస్తరణ వంటి అంశాలపై సమాచారం తెలుసుకోవడం ప్రజల హక్కు. గ్రామసభ అనేది ప్రజలు తమ సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నలు అడగడానికి, పాలకవర్గం నుంచి సమాధానాలు కోరడానికి ఉన్న కీలకమైన వేదిక. అలాంటి వేదికను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించాల్సిన బాధ్యత పాలకవర్గంపై ఉంది.

సుమారు 80 మంది యువకులు సంతకాలు చేసి వినతిపత్రం సమర్పించినా వారి డిమాండ్‌పై స్పష్టమైన నిర్ణయం ప్రకటించకపోవడం యువతను నిరాశకు గురిచేస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ప్రజల తరపున ప్రశ్నలు అడిగే యువతను ప్రోత్సహించాల్సింది పోయి, వారి డిమాండ్‌ను సాధారణ గ్రామసభ చర్చలో కలిపేయడం సమంజసమేనా? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రధానంగా మారింది.

- మరో 10--15 రోజుల్లో ఏం జరగనుంది?

మరో పది నుంచి పదిహేను రోజుల్లో గ్రామసభ నిర్వహించే అవకాశం ఉందన్న నేపథ్యంలో ఫ్యూజన్ కంపెనీ అంశంపై పాలకవర్గం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది. యువత డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ప్రత్యేక గ్రామసభ నిర్వహిస్తారా? లేక సాధారణ గ్రామసభలోనే చర్చిస్తామంటూ తమ నిర్ణయానికే కట్టుబడి ఉంటారా? అన్నది వేచి చూడాల్సి ఉంది. ప్రజల తరఫున ప్రశ్నలు అడగడం తప్పా? పరిశ్రమ విస్తరణకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలని కోరడం తప్పా? ప్రజలకు సమాచారం అందించాల్సిన బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలకు పాలకవర్గం సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. - యువతకు పెద్దపీట వేస్తారా? లేక ప్రశ్నలను పక్కన పెడతారా? భిక్కనూరు గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఇప్పుడు ఇదొక కీలక పరీక్ష. ప్రజల అభిప్రాయాలకు విలువనిస్తూ పారదర్శకంగా వ్యవహరిస్తుందా? లేక యువత కోరిన ప్రత్యేక గ్రామసభ అంశాన్ని పక్కనపెట్టి ముందుకు సాగుతుందా? అన్నది రానున్న రోజుల్లో తెలుస్తుంది

# ఏడుపాయల దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే సతీమణి సునీత రెడ్డి




మెదక్,అక్టోబర్19(విజన్ ఆంధ్ర) : తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ఏడుపాయల వనదుర్గామాత సన్నిధిలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సోమవారం నాడు మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోల శశిధర్ రెడ్డి సతీమణి సునీత రెడ్డి,యూసుఫ్ పేట సర్పంచ్ అనిత నరేందర్ రెడ్డి,ఉప సర్పంచ్,వార్డుసభ్యులు దాకారెడ్డి గారి మధుసూదన్ రెడ్డి, కవితరెడ్డి,కవిత తదితరులు ఏడుపాయల గోకుల్ షెడ్ లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ గత 19సం.గా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొంటున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈసందర్భంగా నవరాత్రుల ప్రత్యేక పూజారులు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సాయిబాబా, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో ఘనంగా బతుకమ్మ

- వాడవాడలా పూల పండుగ సందడి..
- సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చిన మహిళలు

బెల్లంపల్లి అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలు బెల్లంపల్లి పట్టణంలో అంబరాన్నంటాయి.

పట్టణంలోని వాడవాడలా మహిళలు బతుకమ్మ వేడుకలను సంప్రదాయబద్ధంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రంగురంగుల తీరొక్క పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, పసుపు, కుంకుమలతో అలంకరించి పండుగ శోభను తీసుకొచ్చారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు, పూల వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో వేడుకల్లో పాల్గొన్నారు. గునుగు, తంగేడు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు ఆలపించారు. చప్పట్లతో లయబద్ధంగా ఆడుతూ పాడుతూ ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.



# ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలి
- ప్రజలందరి జీవితాల్లో దసరా పండుగ వెలుగులు నింపాలి
- సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్



గజ్వేల్, 19 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరికీ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలు మరియు అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అలాగే మున్సిపాలిటీని అన్ని రంగాల్లో వేగవంతంగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో సహకరించాలని కోరారు. పట్టణ పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పన మరియు సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# దుర్గామాత దర్శించుకున్న ఎస్పీ సంకీర్తన్.. ప్రత్యేక పూజలు

బెల్లంపల్లి అక్టోబర్ 17 విజన్ ఆంధ్ర:బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తీ 33వ వార్డులో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్తన్ ఐపీఎస్ పాల్గొన్నారు. కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంకాల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు ఎస్పీకి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. భవాని మాలధారులు బోనాలతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గోమాస తిరుపతి, పోలు శ్రీనివాస్, గొండ్రా అనుదీప్, గోమాస సాయిక్రాంతి, గుమ్మడి కృష్ణంరాజు, సతీష్, పసుపునేటి వంశీ, దుర్గం వంశీ సాగర్ తదితరులు, భవాని స్వాములు, భక్తులు, బస్తీ ప్రజలు పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాకారం

## - 13 మంది డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

దౌల్తాబాద్,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల స్వామి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణేష్ పంచమి అన్నారు.మండలంలోని కోనాపూర్ గ్రామానికి చెందిన 13 మంది డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు వారు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు సొంతింటిని సమకూర్చాలన్న సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పేదల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని పేర్కొన్నారు. ఇళ్ల పట్టాలు అందుకున్న లబ్ధిదారులు తమ సొంతింటి కల



నెరవేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మహమ్మద్ జహీరొద్దీన్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దాకోల్ల ఆంజనేయులు గౌడ్, కోనాపూర్ ఉపసర్పంచ్ పంచమి రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాల శేఖర్ రెడ్డి, అల్వాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# 14వ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## - మహిళలకు చీరలు, బ్యూటీ కిట్లు పంపిణీ



బెల్లంపల్లి, అక్టోబరు 19 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి పట్టణంలోని 14వ వార్డులో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బతుకమ్మలను అందంగా, సంప్రదాయబద్ధంగా అలంకరించిన మహిళలకు మొదటి, రెండో, మూడో బహుమతులుగా చీరలను టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి అందజేశారు. మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఋటాయు కాస్మోటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన బండి లక్ష్మణ్ బ్యూటీ కిట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని బతుకమ్మ పాటలు, ఆటలతో సందడి చేశారు. బహుమతులు అందించడంపై బస్తీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు





దౌల్తాబాద్,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): మండల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడాల మల్లేశం దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి నింపాలని కోరుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# విజయదశమి శుభాకాంక్షలు

## - నాగులపల్లి కవిత పవన్ కుమార్



గజ్వేల్, 19 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలంగాణ ప్రజలకు, సిద్దిపేట జిల్లా ప్రజలకు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మరియు 17వ వార్డు ప్రజలకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 17వ వార్డు బీజేపీ సీనియర్ నాయకులు నాగులపల్లి కవిత పవన్ కుమార్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ, పూలనే దైవంగా పూజించే బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే దసరా పండుగ ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ పవిత్ర పండుగల సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 17వ వార్డు ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించారు. బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రజలందరికీ ఈ పండుగలు ఎనలేని సంతోషాన్ని తీసుకురావాలని కోరుకుంటూ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాయత్రి నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## - తొమ్మిది రోజులపాటు ఉత్సాహంగా వేడుకలు..

## - సద్దుల బతుకమ్మ సందర్భంగా ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం

బోడుప్పల్,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గాయత్రి నగర్ ఫేస్-1 కాలనీలోని బతుకమ్మ చౌరస్తా వద్ద తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఉత్సాహంగా పండుగ సంబరాలు జరుపుకున్నారు.చివరి రోజు ఉత్తమ బతుకమ్మల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని ముస్కు రవీందర్ రెడ్డి, ద్వితీయ బహుమతిని విజయ చుక్కయ్య గౌడ్ అందజేశారు. ఇతర బతుకమ్మలను పేర్చిన మహిళలకు సైతం బహుమతులు అందించి ప్రోత్సహించారు.కాలనీలో ఐక్యత, సాంస్కృతిక సంప్రదాయాలు ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో కాలనీ మాజీ అధ్యక్షుడు ఎం.డి. జహంగీర్, డి.వి. రామకృష్ణ, ముస్కు రవీందర్ రెడ్డి, ఏ. రాజీవ్వీరు, చిత్తలూరి రామ్మూర్తి గౌడ్, ఉపేందర్, జూపల్లి రాజేంద్రరావు, ఎస్.కె. సత్యనారాయణ, గుర్రం చుక్కయ్య గౌడ్ ,మహిళలు ఎస్.కె. కావ్య, ఎం. అఖిల, గూడ చంద్రకళ, సేవర్తి పద్మ, ఆర్.కె. స్వర్ణలత, శివలీల, జె. అంజలి, మంగమ్మతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

## - గజ్వేల్ సమగ్ర అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలి

## - కేసీఆర్ పాలనలోనే తెలంగాణ అభివృద్ధికి బాటలు

## - హామీలు నెరవేర్చకుండా రేవంత్ ప్రభుత్వం కాలయాపన

## - హామీలు నెరవేర్చాలి... లేదంటే ప్రజల తిరుగుబాటు తప్పదు

## - బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్.సి. సంతోష్

గజ్వేల్, 19 అక్టోబర్ 2026 (విజన్ ఆంధ్ర) : సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.సి. సంతోష్ విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినం సందర్భంగా మున్సిపల్ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎన్.సి. సంతోష్ మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి కోసం ప్రజలు, మున్సిపల్ పాలకవర్గం, అధికారులు మరియు సిబ్బంది అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా మొదటి స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. కేసిఆర్ నాయకత్వంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించారని, రైతాంగం పంటలు సమృద్ధిగా పండించి సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. నాణ్యమైన ఉచిత విద్యుత్ మరియు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని ప్రతి చెరువు నిండుకుండలా మారేలా నీటి వసతి కల్పించారు. పేద కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేశారు. నాణ్యమైన విద్య, మౌలిక వసతులతో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశారని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత మూడేళ్లుగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలను మరియు 420 హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చి ప్రజలకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలందరికీ మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నిర్లక్ష్యానికి నిలయంగా 'పల్లె ప్రకృతి వనం'

సారంగాపూర్, అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర : మండలంలోని స్వర్ణ గ్రామ పంచాయతీ ఉన్న పల్లె ప్రకృతి వనం పర్యవేక్షణ లేక అధ్వానంగా తయారైంది. వనంలో కూర్చోవడానికి ఏర్పాటు చేసిన బెంచీలు విరిగిపోయి, చెత్తాచెదారంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. పార్కులోని బోర్డులు పాడైపోయి, కనీస నిర్వహణ కరువైంది. ప్రజాధనం వృథా కాకుండా సంబంధిత అధికారులు స్పందించి వనాన్ని పునరుద్ధరించాలని స్థానికులు కోరుతున్నారు

# 13వ వార్డులో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**- ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేసిన రేణికుంట్ల ప్రవీణ్..**



బెల్లంపల్లి అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర ) : బెల్లంపల్లి పట్టణంలోని 13వ వార్డులో సద్దుల బతుకమ్మ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రేణికుంట్ల ప్రవీణ్ ఆడపడుచులకు పండుగ శుభాకాంక్షలు తెలిపి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజకుమార్, బస్తీ కమిటీ సభ్యులు చింతల శ్రీనివాస్, నూనె ప్రభాకర్, ఉమేష్, సాయి కృష్ణ, గజేందర్ య్షదవ్, అరుణ్ కుమార్, అసం అఖిల్‌తో పాటు బస్తీ మహిళలు యువకులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడి

మందమర్రి,అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : స్థానిక మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని శివారులో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో నార్కోటిక్ టీమ్,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ దీకొండ రమేష్,ఆర్ఎస్ఐ ప్రవీణ్ సిబ్బంది కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని,వారి వద్ద నుంచి రూ. 86,230 నగదు,6 సెల్‌ఫోన్లు,ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో వడ్డే కుమార్,దురిశెట్టి శ్రీనివాస్,కర్ణ వెంకటేష్,సల్లు సతీష్,సల్ల సదానందం,కొట్టే కిషోర్ ఉన్నారు. కాగా అదుపులోకి తీసుకున్న ఆరుగురిని,స్వాధీనం చేసుకున్న నగదు,సెల్‌ఫోన్లు,బైక్‌తో సహా తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం మందమర్రి పోలీస్ స్టేషన్ వారికి అప్పగించారు.



# బోథ్‌లో పండుగ సాయన్న జయంతి పోస్టర్ ఆవిష్కరణ

బోథ్ అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర : ప్రజా వీరుడు తెలంగాణ రాబిన్ హుడ్ పాలమూరులో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి దారుణంగా హత్య కావించబడ్డ ముదిరాజు ముద్దుబిడ్డ పండుగల సాయన్న 174వ జయంతి ని విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజ్ సంఘాల నేతలు సోమవారం పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , పండుగ సాయన్న ఉత్సవ సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు సలేంద్ర శివయ్య ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులుమందుల రమేష్,బోథ్ మండల అధ్యక్షులు జూశీగాల భోజన్న ముదిరాజ్,బొజ్జ సాయన్న గొండ్ల భోజరాజు ముదిరాజ్ సున్నపు శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ముదిరాజ్ హక్కుల కోసమే కాకుండా బహుజన హక్కుల కోసం తమ ప్రాణ త్యాగం చేసిన పండుగల సాయన్న సేవలను గుర్తించిన ప్రభుత్వం ఈనెల 22న రవీంద్ర భారతి వేదికగా అధికారికంగా నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా 22వ తేదీన అదిలాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ సమావేశం మందిరంలో నిర్వహించే పండుగ సాయన్న జయంతి అధికారిక కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గానికి చెందిన ముదిరాజులందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని వారు



పిలుపునిచ్చారు ముదిరాజులను బీసీ డీ నుండి బీసీఏలోకి మారుస్తూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన జీవో నంబర్ 15 యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ముదిరాజులు ఉన్న గ్రామాల్లో పెద్దమ్మ తల్లి ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం స్థలాలు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . పొచ్చర గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణంలో ఉన్న సమస్యలను తొలగించాలని బోథ్ ఎమ్మార్వో సుభాష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ముదిరాజ్ మహాసభ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కంచం లక్ష్మణ్ ముదిరాజ్ ఉద్యోగుల విభాగం కన్వీనర్ వన్యబోయిన చిన్నయ్య ముదిరాజ్, జెట్టి రాజేశ్వర్ ముదిరాజ్, సున్నం శ్రీనివాస్, కూన స్వామి, గోన్ల పోతన్న,నాయుడిశ్రీనివాస్,యాతకరినారాయణ,అయినవేని నర్సయ్య, కడారి రవి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

# మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం

**మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం**

**మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా ఐడిఓసి సమావేశ మందిరంలో 'ప్రజావాణి' కార్యక్రమం: 23 దరఖాస్తుల స్వీకరణ**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర బ్యూరో) : మేడ్చల్ – మల్కాజ్‌గిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్,, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి, మరియు జిల్లా రెవెన్యూ అధికారి మాలతి హాజరై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై బాధితులు, అర్జీదారుల నుంచి మొత్తం 23 దరఖాస్తులు నమోదయ్యాయి.

అందిన వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, ఆచరణాత్మకమైన చర్యలు తీసుకొని త్వరతగతిన సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు.



బాధితులు సమర్పించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా నిర్ణీత వ్యవధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలనా సిబ్బంది మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ శ్రీ మిక్కిలినేని మను చౌదరి: మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 (విజయ్ ఆంధ్ర బ్యూరో) : విజయదశమి (దసరా) పండగ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, హృదయపూర్వక విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులను, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో విలసిల్లాలని, ప్రజలందరూ ఈ పండుగను శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య మరియు సోదరభావంతో జరుపుకోవాలని, ప్రతి అడుగు విజయవంతం కావాలని కోరుకున్నారు.



# పారిశుద్ధ్య కార్మికులకు దసరా దుస్తుల పంపిణీ

బోథ్. అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర ) : దసరా పండుగ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సర్పంచ్ దుస్తులను పంపిణీ చేశారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం కౌట(బి) గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సర్పంచ్ ఒరగంటి స్వామి దుస్తులను పంపిణీ చేశారు. తొమ్మిది మంది పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీవో మాట్లాడుతూ సర్పంచ్ ఇంత గొప్ప ఆలోచన రావడం అభినందనీయమని అన్నారు. పారిశుధ్య కార్మికులతో గ్రామ పరిశుభ్రత ఉంటుందని వారి సేవలను కొనియాడారు. గ్రామ పంచాయతీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో ఉప సర్పంచ్ ఇట్టేడి రమణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# "సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ"

## - మంత్రి వివేక్ వెంకటస్వామి

హాజరయ్యారు. స్థానిక ఐదో వార్డు అమరవాది వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,సతీమణి సరోజతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం గద్దె రాగడి ఏరియాలో రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ మంత్రి వివేక్ ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. మంత్రి వెంట డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు వోడ్నాల శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు పల్లె రాజు,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అయోధ్యనగర్ కాలని లో స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 15వ ఏటా దసరా దుర్గా నవరాత్రి ఉత్సవాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19( విజన్ ఆంధ్ర బ్యూరో) : అయోధ్యనగర్ కాలని స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా దసరా పండుగ దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి.

ఈ ఉత్సవాలలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బాబీ, సోమయ్య, సత్యనారాయణ, ఉమేష్ సింగ్, యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బికుంట సిద్ధిరాములు గారు, పోగు సమ్మాన్ నేత గారు, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి గారుబి, కాలనీ పెద్దలు, మహిళలు మరియు పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్..

బెల్లంపల్లి అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని వివిధ వార్డుల్లో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.

ఈ సందర్భంగా మహిళలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రాధాన్యమిస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

అనంతరం పోచమ్మ చెరువు వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. అందంగా బతుకమ్మలను పేర్చిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు సద్దుల బతుకమ్మ, విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ దావ స్వాతి, నాయకులు





దావరమేష్, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కమిషనర్ తన్నీరు రమేష్, ఏసీపీ కిరణ్ కుమార్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

## - డీఎంహెచ్ఓ డాక్టర్ నరేంద్ర రాథోడ్

నస్పూర్(మంచిర్యాల), అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ నరేంద్ర రాథోడ్ ఆదేశించారు. గురువారం ఆయన నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను, మందుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో కలిసి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, సేవల నాణ్యతపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ క్రింది అంశాలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ: 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమణ వ్యాధుల (బీపీ, షుగర్ తదితర) పరీక్షలు నిర్వహించి, వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలి. బాధిత రోగులకు క్రమం తప్పకుండా మందులు అందజేయాలి.

డిజిటల్ నమోదు, వైద్య శిబిరాలు: ఆసుపత్రికి వచ్చే ప్రతి ఓపీ కేసుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి. 'ఈ–ఔషధి' పోర్టల్‌లో మందుల వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి. వర్షాకాలం, వ్యాధులు ప్రబలే సీజన్లలో స్థానిక కార్పొరేటర్ల సహకారంతో ప్రభావిత



ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలి.

పరిసరాల శుభ్రత, డ్రై డే: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రతి వారం రెండు రోజులపాటు తప్పనిసరిగా 'డ్రై డే' పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పీహెచ్సీ ఆవరణను నిరంతరం పరిశుభ్రంగా ఉంచుతూ సంబంధిత ఫోటోలను పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలి.

మాతాశిశు సంరక్షణ: గర్భిణుల వివరాలను ఎంసీహెచ్ పోర్టల్‌లో సకాలంలో నమోదు చేసి, క్రమం తప్పకుండా టీకాలు ఇప్పించాలి. ప్రభుత్వాసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి. గర్భిణులను స్కానింగ్ పరీక్షలకు తరలించేందుకు 'అమ్మ ఒడి' అత్యవసర సమయాల్లో '108' అంబులెన్స్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.

చేతుల పరిశుభ్రతతోనే వ్యాధులకు చెక్: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ, చేతుల అపరిశుభ్రత వల్ల వ్యాధికారక సూక్ష్మజీవులు సులభంగా శరీరంలోకి ప్రవేశించి డయేరియా, వాంతులు, విరేచనాలు, కడుపునొప్పి, శ్వాసకోశ సమస్యలకు దారితీస్తాయన్నారు. ఆహారం తీసుకునే ముందు, మరుగుదొడ్డి వాడిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలని, గ్రామీణ సభలు, ఆసుపత్రి ఓపీ ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, నర్సింగ్ అధికారి కవిత, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల్లో ఘనంగా చండీ హోమం

## -అమ్మవారిని దర్శించుకున్న మేయర్ దర్శి మధుకర్



నస్పూర్(మంచిర్యాల),అక్టోబర్ 15 (విజన్ ఆంధ్ర): మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆర్‌కే7, ఆర్‌కే న్యూటెక్ గనుల ఆవరణలో జరుగుతున్న దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూర్ణాహుతి, చండీ హోమం కార్యక్రమాల్లో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్శి మధుకర్ పాల్గొన్నారు. కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, ఐఎన్‌టీయూసీ (×చీఖజ) జిల్లా అధ్యక్షులు పుదరి తిరుపతితో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మేయర్ దర్శి మధుకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో గని కార్మికులు, ఉద్యోగుల కుటుంబాలు, పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు.

ఈ పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ కర్రె శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీలు రౌతు సత్యనారాయణ, మేదరి మహేందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పేరం రమేష్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ ల్యాగల శ్రీనివాస్, యూనియన్ నాయకులు అశోక్, మెండే వెంకన్న, బొలిశెట్టి శ్రీకాంత్, ఆలయ కమిటీ ప్రతినిధులు, సింగరేణి గని అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





# బతుకమ్మ సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లి పట్టణంలోని 6, 10, 11, 12, 21, 22వ వార్డుల్లో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పాల్గొన్నారు. మహిళలు, స్థానిక ప్రజలతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, మహిళల ఆత్మీయత, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ చేరి పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు. మహిళల కోలాటాలు, బతుకమ్మ పాటలతో ఆయా వార్డుల్లో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమాల్లో మహిళలు, ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివమ్మ కాలనీలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 ( విజన్ ఆంధ్ర బ్యూరో) : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీలో అంగరంగ వైభవంగా జరిగాయి. మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ వేడుకలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, ఆటపాటలతో పండుగ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు, రాష్ట్ర సంస్కృతి వైభవానికి ప్రతీక అని అన్నారు. పూలను దేవతగా భావించి పూజించే విశిష్టమైన సంప్రదాయం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి మహిళలు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించుకోవడం తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందన్నారు.



బతుకమ్మ పండుగ పూల సంబురమే కాకుండా ప్రకృతితో మమేకమయ్యే పండుగ అని, మహిళల ఐక్యతకు, కుటుంబాల మధ్య ఆత్మీయతకు ప్రతీకగా నిలుస్తుందని గాంధీ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆడపడుచులందరికీ సద్దుల బతుకమ్మ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లుల సంగీత ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

### - ఆడపడుచులు, చిన్నారులకు ఆటల పోటీలు..

### విజేతలకు బహుమతులు

బెల్లంపల్లి అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర: బెల్లంపల్లిఎపట్టణంలోని 65 డీప్ ఏరియా లో మోడీ క్యాంటీన్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, చిన్నారుల కోసం వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఆడపడుచులు, చిన్నారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని సందడి చేశారు.

ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులను అందజేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మలను అలంకరించి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

ఈ సందర్భంగా నల్లుల సంగీత మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, సంప్రదాయానికి ప్రతీక అన్నారు. మహిళలు, చిన్నారులు ఒకచోట చేరి ఆనందంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఆటల పోటీలు, బహుమతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని తమ సంతోషాలను పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు.

కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

బతుకమ్మల్లో బీజేపీ కండువాలు

బెల్లంపల్లి పట్టణంలోని బీజేపీ నాయకురాలు మోడీ క్యాంటీన్ నల్లుల సంగీత ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సందర్భంగా ప్రధాని మోదీపై అభిమానాన్ని చాటుతూ బీజేపీ కండువాలతో ప్రత్యేక బతుకమ్మను రూపొందించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





# ఖేలో ఇండియా వాలీబాల్ ఎంపిక పోటీలు



బెల్లంపల్లి అక్టోబర్ 19 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి మండలం తాళ్లగురజాల గ్రామంలో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అండర్-17 బాలురు, బాలికల వాలీబాల్ ఎంపిక పోటీలు సోమవారం నిర్వహించారు. బెల్లంపల్లి పోలీసు శాఖ సహకారంతో జరిగిన ఈ పోటీల్లో పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్లగురజాల సర్పంచ్ వంగ రాములు మాట్లాడుతూ.. వాలీబాల్‌లో ప్రతిభ, నైపుణ్యం కలిగిన క్రీడాకారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారత వాలీబాల్ క్రీడాకారుడు ఏసీసీ రవి, తాళ్లగురజాల ఎస్ఐ ప్రశాంత్, చంద్రవెల్లి సర్పంచ్ శ్రీనివాస్, తాళ్లగురజాల ఉపసర్పంచ్ డాకూరి సురేష్, వార్డు సభ్యులు వెంకటేష్, కోటయ్య, సీనియర్ క్రీడాకారులు ముస్తఫా, రమేష్, రషీద్, నరేష్, సందీప్, కేశవ్, రాహుల్, సాయికుమార్, గ్రామస్తులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## సంగారెడ్డి జిల్లా డి సి సి అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్, అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర) పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని డి సి సి అధ్యక్షులు పట్లోల చంద్రశేఖర్ రెడ్డి అన్నారు సోమవారం మానూర్ మండలంలోని ఎన్ జి హుక్రాన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల ను ఆయన చేతుల మీదుగా ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు అర్హులైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురునాథ్ పటేల్, సర్పంచ్ గోపాల్, నరసింహ రెడ్డి, డాక్టర్ బబ్లూ, శ్రీకాంత్ రెడ్డి, ఏక్ నాథ్ రావు పటేల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలి

## సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు ప్రభాకర్ రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు ఎన్హెచ్ఎం జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన ధర్నా ఉద్రిక్తంగా, హోరాహోరీగా సాగింది. గత వారం రోజులుగా నిరసన తెలుపుతున్న కార్మికులకు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముడుపు ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో సుమారు 17,000 మంది, ఆదిలాబాద్ జిల్లాలో 400 మందికి పైగా ఎన్హెచ్ఎం ఉద్యోగులు సుమారు 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని తెలిపారు. వీరందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించిన స్థాయిలో చర్యలు లేకపోవడం వల్లనే సమస్య పెండింగ్‌లో ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో స్పందించి పీఎఫ్, ఈఎస్ఐ వంటి కనీస చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమస్యను ఏకైక



సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, అలాగే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు సలీం ఖాన్, కార్మిక నాయకులు కుంటల రాములు, మోహన్, ప్రమోద్ తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు. అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు కాంట్రాక్ట్ వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

## - చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## - సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

ఆదిలాబాద్ అర్బన్, అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని, కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 25, 26 తేదీలలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద మల్టిపుల్ డేస్ ధర్నాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులందరికీ కనీస వేతనం రూ. 30 వేలకు పెంచాలని, ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలను ఆపాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ, డీఏ కరువు భత్యాన్ని వర్తింపజేయడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి పెన్షన్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం తలపెట్టిన ఈ చలో





హైదరాబాద్ ధర్నా కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అగ్గిమల్ల స్వామి, సహాయ కార్యదర్శులు ఆర్. సురేందర్, పండుగ పోచ్చన్న, దర్శనాల నాగేష్, జిల్లా కమిటీ సభ్యులు సిరిగిరి దశాంత్, నాయకులు జనార్దన్, హరీష్, శేఖర్ రాజు, వినీత్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఎండి. సర్దార్

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర అక్టోబర్ 19 : పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండి. సర్దార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించిన పీఆర్‌టీయూ రాష్ట్ర సర్వసభ్య సమావేశాల్లో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోగా, సర్దార్‌కు రాష్ట్రస్థాయి బాధ్యతలు అప్పగించారు.అక్కన్నపేట మండలం రేగొండ ఎంపీయూపిఎస్‌లో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న సర్దార్‌కు ఉపాధ్యాయ సంఘంలో ఉన్న సేవలు,అనుభవాన్ని గుర్తించి ఈ పదవి కేటాయించారు.ఆయన ఎన్నికతో అక్కన్నపేట మండలానికి రాష్ట్ర కార్యవర్గంలో ప్రాతినిధ్యం లభించిందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.తన ఎన్నికకు సహకరించిన పీఆర్‌టీయూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు సుంకరి బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మల్లుగారి ఇంద్రసేన, ప్రధానకార్యదర్శి శశిధర్ శర్మతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు ఎం.డి. సర్దార్ కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకుల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని పేర్కొన్నారు.సర్దార్ ఎన్నిక పట్ల అక్కన్నపేట మండల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.



# ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో బతుకమ్మ ఉత్సవాల బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ గారు.

బతుకమ్మ వేడుకలు ప్రశాంత వాతావరణంలో పటిష్ట పోలీస్ బందోబస్తు మధ్య జరిగేలా చర్యలు చేపట్టాలని నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా భక్తులు మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పండగ వేడుకలు ప్రశాంతంగా మరియు సురక్షిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన. బందోబస్తు ఏర్పాట్లు చేపట్టారు ఈ నేపథ్యంలో నేడు ఆర్మూర్ పోలీస్ స్టేషన్. పరిధిలోని గుండ్ల చెరువు వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య ఐపీఎస్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఉత్సవాలకు హాజరయ్యే మహిళలు ప్రజల భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలను పరిశీలించారు అనంతరం ఆర్మూర్ పట్టణంలోని గోల్ బంగ్లా వద్ద నిర్వహిస్తున్న బతుకమ్మ ఉత్సవాలను కూడా పోలీస్ కమిషనర్ పర్యవేక్షించారు ఇట్టి కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ తో పాటు ఆర్మూర్ ఎసిపి మరియు ఎస్ హెచ్ ఓ లు ఎస్సైలు పోలీస్ బృందం మున్సిపల్ కమిషనర్ మరియు మునిసిపల్ చైర్మన్ బతుకమ్మ ఉత్సవాల్లో తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ నేత వజ్రేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేతలు

మల్కాజిగిరి జిల్లా అక్టోబర్ 19 ((విజన్ ఆంధ్ర బ్యూరో ) : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసిసి మాజీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, కుత్బుల్లాపూర్ 286వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిట్ల ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ , తెలంగాణ ఉద్యమ నాయకుడు మాజీ గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీ , కాంగ్రెస్ నాయకులు గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ , ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు బి రంగయ్య , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు పాల్గొన్నారు

## మహార్ణవమి సందర్భంగా ఆర్మూర్ లోని టీచర్స్ కాలనీ ఆర్ఎస్ఎస్ శాఖ ఆధ్వర్యంలో ఆయుధ పూజ.

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని టీచర్స్ కాలనీ శ్రీ సరస్వతి శిశు మందిర్ లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శాఖ ఆధ్వర్యంలో మహార్నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయుధ పూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రతినిధులు స్వయం సేవకులు సంప్రదాయ పద్ధతిలో ఆయుధాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమాజ రక్షణ ధర్మరక్షణ నిర్మూలనలో ఆయుధ పూజ ప్రాముఖ్యతను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్ఎస్ఎస్ సభ్యుల కమిటీ సభ్యుల బృందం. బండి రాజు నర్సయ్య శేఖర్ సత్య శ్రీను విజయ్ ఆనంద్ పోశెట్టి రాజన్న సాగర్ సతీష్ రెడ్డి ఎర్ర వార్ శ్యాంసుందర్ స్వయం సేవకులు మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరా పండుగ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నింపాలి

## - ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు గంప రవి గుప్త



దౌల్తాబాద్,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): మండల ప్రజలందరూ విజయదశమి పండు గను సుఖసంతోషాలతో జరుపుకోవాలని సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు గంప రవి గుప్త ఆకాం క్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగ నిలుస్తుందని పేర్కొన్నారు. దసరా పర్వదినం ప్రతి కుటుంబంలో ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని కోరుకున్నారు. ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనిస్తూ, తమ లక్ష్యాలను సాధించాలని గంప రవి గుప్త పేర్కొన్నారు.

## మహిషాసుర మర్దిని అవతారంలో దుర్గమ్మ దర్శనం

దౌల్తాబాద్,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విశేష అలంకరణలో కొలువుదీరిన అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ముక్కెర రాణి పెంటయ్య, ముత్యంగారి అర్చన అశోక్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.



# హైదరాబాద్ పరిధిలో భారీగా ఎస్ఐల బదిలీలు

### హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది ఎస్ఐల బదిలీలు
### అన్ని విభాగాల పరిధిలో భారీ మార్పులు
### ఎక్కువ కాలం ఒకే చోట పనిచేసిన వారికి స్థాన చలనం
### బదిలీ అయిన వారు వెంటనే విధుల్లో చేరాలని సిపి సజ్జనార్ ఆదేశాలు

హైదరాబాద్ ( విజన్ ఆంధ్ర) : నగరంలో పండుగల సమయంలో పోలీస్ శాఖలో భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో 75 మంది సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) లను బదిలీ చేస్తున్నట్లు సిపి సజ్జనార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా సౌలభ్యం, శాంతిభద్రతల పటిష్టతలో భాగంగా ఈ బదిలీలు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్లు, లాండ్ ఆర్డర్, ట్రాఫిక్ , క్రైమ్, కంట్రోల్ రూమ్ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులను ఈ బదిలీల ప్రక్రియలో భాగంగా మార్పు చేశారు. ముఖ్యంగా ఎక్కువ కాలం ఒకే చోట పని చేసిన అధికారులను వేరు వేరు స్టేషన్లకే కాకుండా వేరు వేరు విభాగాలకు కూడా బదిలీ చేసినట్లు తెలియ వస్తుంది. బదిలీ అయిన అధికారులు తక్షణమే తమ తమ విధుల్లో చేరాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం లేదా నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# లింగంపల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

మెదక్ /రేగోడ్ అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలంలోని టీ.లింగంపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ కొనదొడ్డి ఆనందం బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఘనంగా చేశారు.వారి సమక్షంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ సంతోషంగా సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందం మాట్లాడుతూ బతుకమ్మ అనేది ప్రకృతిలోని పువ్వులను పూజిస్తూ వేడుకలు నిర్వహించడం మన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు.ఈ వేడుకల్లో పిఏసిఎస్ డైరెక్టర్ శివాజీ రావు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,గ్రామ ఉప సర్పంచ్ అమృత్ రావు,వార్డు సభ్యులు,గ్రామ యూత్ అధ్యక్షులు చంద్రయ్య,మారుతీ రావు, సంతోష్ రావు, కంటేశ్వర్,శివ కుమార్, రామ రాజు,విట్టల్ గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు,యువ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం తిరస్కరించిన మున్సిపల్ కమిషనర్

## రాష్ట్ర మానవహక్కుల సంఘం అధ్యక్షులు జాహిర్



నర్సాపూర్, అక్టోబర్ 19:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) నర్సాపూర్ పట్టణంలో నెలకొన్న రోడ్ల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే మున్సిపల్ కమిషనర్ సాయి కుమార్ తిరస్కరించాడని రాష్ట్ర మానవ హక్కుల సంఘం అధ్యక్షులు జాహిర్ ఇక్బల్ ఆరోపించారు. సోమవారం నాడు అయన మాట్లడుతూ నర్సాపూర్ పట్టణంలో జరుగుతున్నా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనుల జాప్యం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు పడుతున్నారని ఈ విషయమై ఒక వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే తిరస్కరిస్తూ పనిపాట లేదా అయ్యే టప్పుడే పనులు అవుతాయి అంటూ నిర్లక్ష్యం గా సమాదం ఇచ్చారని అన్నారు. ఒక దశలో మీకు విలేకరులకు పనిపాట లేదు అంటూ మాట్లడారని అన్నారు. కారులో వెళ్తుంటే సైతం వినతి పత్రం తీసుకొమ్మని చెపినా పట్టించుకోకుండా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినా సరే అంటూ వెళ్లిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్ని నెలలుగా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పేరిట రోడ్లు తవ్వి సిమెంటు రోడ్లు వేయకపోవడంతో ప్రజలు ప్రమాదల బారిన పడుతున్నారని అన్నారు. ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరించిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# దళిత చిన్నరైతుల భూముల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి

## - ప్రజావాణిలో మేతరి అశోక్ రిమైండర్




మెదక్ /రేగోడు అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర ): రేగోడు మండలం కేంద్రంలో సోమవారం ప్రజావాణిలో టి.లింగంపల్లి గ్రామానికి చెందిన దళిత చిన్న రైతు మేతరి అశోక్, తన వ్యవసాయ భూముల అభివృద్ధికి సంబంధించిన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రేగోడు ఎంపీడీఓ ప్రజావాణిలో రిమైండర్ సమర్పించారు.గతంలో 27 ఏప్రిల్ 2026న సమర్పించిన గ్రీవెన్స్‌పై చర్యలు తీసుకోవాలని, ఇదే సమస్యలను ముఖ్యమంత్రి ప్రజావాణిలో కూడా గుర్తుచేసిన విషయాన్ని ఆయన తన వినతిలో ప్రస్తావించారు.తనకు సర్వే నం. 29/ఈలో 15 గుంటలు, సర్వే నం. 31/రూ లో 8 గుంటల భూమి ఉందని అశోక్ తెలిపారు. భూమిలో గులకరాళ్లు అధికంగా ఉండటంతో గతంలో ఒకసారి రాళ్ల తొలగింపు చేపట్టినా, భూమిని దున్నినప్పుడు మళ్లీ రాళ్లు బయటపడుతున్నాయని పేర్కొన్నారు. పథక నిబంధనల ప్రకారం రెండోసారి రాళ్ల తొలగింపు సాధ్యం కాదని అధికారులు చెబుతున్న నేపథ్యంలో,తమ ప్రాంతపు ప్రత్యేక భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, అవసరమైన ప్రత్యేక అనుమతుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని కోరారు.

# టి.జి.పి.ఎస్.సి ఆన్‌లైన్ సీబీఆర్‌టీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## - టి జి.పి ఎస్.సి .చైర్మన్ బుర్ర వెంకటేశం



ꞏమహబూబ్‌నగర్ : ఈ నెల 24, 26 తేదీల్లో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.ఎస్.సి) నిర్వహించే అసిస్టెంట్ సైంటిస్ట్ గ్రేడ్-××, అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ (పొల్యూషన్ కంట్రోల్ బోర్డు) నియామక పరీక్షలను తొలిసారిగా ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (సి.బి.ఆర్.టి) విధానంలో నిర్వహిస్తున్నందున, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన అన్ని జిల్లాల కలెక్టర్లతో పరీక్షల నిర్వహణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. జిల్లాల వారీగా చేపట్టిన ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశానికి మహబూబ్‌నగర్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ హాజరయ్యారు.

ఈ సందర్భంగా టీజీపీఎస్సీ చైర్మన్ బుర్ర వెంకటేశం మాట్లాడుతూ, కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని, అక్రమాలకు తావులేకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి 24 మంది అభ్యర్థులకు ఒక ఇన్విజిలేటర్‌ను నియమించి, సిబ్బందికి ముందస్తు శిక్షణ ఇవ్వాలని సూచించారు. నిరంతర విద్యుత్ సరఫరాతోపాటు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, ఆర్టీసీ రవాణా, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్లు స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించాలని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి: అదనపు కలెక్టర్ హరిప్రియ

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ మాట్లాడుతూ, టీజీపీఎస్సీ నిర్వహించే ఆన్‌లైన్ సీబీఆర్‌టీ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

మహబూబ్‌నగర్‌లోని జయప్రకాష్ ఇంజినీరింగ్ కళాశాల, ఎం.ఎస్ ఏస్ ఇన్ఫోటెక్, ఫాతిమా విద్యాలయాల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో అక్టోబర్ 24, 26 తేదీల్లో ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో మొత్తం 640 మంది అభ్యర్థులు కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్ల నియామకాన్ని ముందుగానే చేపట్టాలని సూచించారు. అవసరమైన సిబ్బందిని పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ కళాశాలల నుంచి సమకూర్చుకోవాలని, సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయం చేసుకుని సిబ్బంది వివరాలను సేకరించాలని తెలిపారు. చివరి నిమిషంలో సిబ్బంది కొరత ఏర్పడకుండా అదనపు ఇన్విజిలేటర్లను ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల్లో కంప్యూటర్లు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, ఇతర సాంకేతిక సదుపాయాలను ముందుగానే తనిఖీ చేయాలని, పరీక్ష ప్రారంభానికి ముందే అన్ని వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. ఏవైనా లోపాలు గుర్తిస్తే వెంటనే సరిచేయాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అభ్యర్థుల రాకపోకలకు అనుకూలంగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు.

అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీ (ఫ్రిస్కింగ్) చేయాలని, మొబైల్ ఫోన్లు, అనుమతి లేని ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోపలికి తీసుకెళ్లకుండా చూడాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో ఏవైనా సమస్యలు తలెత్తితే చీఫ్ సూపరింటెండెంట్లు సమన్వయంతో వ్యవహరించి వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష ప్రారంభం నుంచి ముగింపు వరకు అభ్యర్థుల హాజరు, పరీ...



## తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన పదవ తరగతి స్నేహితులు

ఇబ్రహీంపట్నం ,అక్టోబర్ 19(విజన్ ఆంధ్ర ): పదవ తరగతి బ్యాచ్ మెంట్ చని పోవడంతో అతడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆసరాగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010 పదవ తరగతి బ్యాచుకు చెందిన గోపి లాల్ గత నాలుగు నెలల క్రితం మృతి చెందాడు. దీంతో నాటి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అంతా కలిసి జమ చేసి 15,000 /- రూపాయలు నగదును మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అందజేశారు. మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఓదార్యాన్ని పలువురు అభినందించారు ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహితులు , మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ప్రసాద్ మృతి

**- పోలీస్ శాఖకు తీరని లోటు..**

**- ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సంతాపం**

మెదక్, అక్టోబర్ 19:(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : విధులకు హాజరయ్యేందుకు వస్తూ రోడ్డు ప్రమాదంలో ఏఆర్ ఎస్ఐ ప్రసాద్ మృతి చెందడం తీవ్ర విషాదకరమని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ అన్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి మెదక్‌కు వస్తున్న సమయంలో నర్సాపూర్--మెదక్ మార్గంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనం స్కిడ్ కావడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ప్రసాద్ మృతి చెందారు. ప్రసాద్ మృతి పోలీస్ శాఖకు తీరని లోటని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 19: (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు,మాజీ ఉపసభాపతి ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.దసరా పండుగ ప్రతి ఒక్కరినీ సన్మార్గంలో నడిపించే స్ఫూర్తిని అందిస్తుందని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించుకున్న ప్రజలంతా విజయదశమిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను ఐకమత్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.జగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో విజయాలు, ఆనందాలు వెల్లివిరియాలని కోరారు. దుర్గామాత దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని ఆకాంక్షించారు.



# అక్టోబర్ 21 నుండి జిల్లా వ్యాప్తంగా ఉచిత బ్యాంకింగ్, బీమా సేవల ప్రత్యేక శిబిరాలు

**- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా**

?మహబూబ్‌నగర్ జిల్లా : కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, పట్టణ స్థానిక సంస్థల (ఖూదీ) పరిధిలో ఈ నెల 21 నుండి డిసెంబర్ 31 వరకు ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలు, బ్యాంకింగ్ సేవల ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ప్రజలందరికీ బ్యాంకింగ్ మరియు బీమా సౌకర్యాలను పూర్తిస్థాయిలో చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

?ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన ఖాతాల ప్రారంభం, ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా జీవిత బీమా, ప్రధాన్ మంత్రి సురక్ష భీమా యోజన ద్వారా ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. వీటితో పాటు అసంఘటిత రంగ కార్మికుల కోసం అటల్ పెన్షన్ యోజన నమోదు, జన్ ధన్ ఖాతాల కేవైసీ (జ-ఖీజ �d =వ-ఖీజ) నవీకరణ, పొదుపు ఖాతాలలో నామినీల నమోదు మరియు ఇతర సదుపాయాల పునరుద్ధరణ వంటి సేవలను బ్యాంకు అధికారుల ఆధ్వర్యంలో నేరుగా క్షేత్రస్థాయిలోనే అందుబాటులో ఉంచుతున్నామని వివరించారు.



?శిబిరాలు నిర్వహించే ముందస్తు రోజున ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,మున్సిపాలిటీలో వార్డ్ అధికారులు తప్పనిసరిగా టామ్-టామ్ (ఞఖఅసశీతీఖ) ద్వారా ప్రజలకు విస్తృత సమాచారం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా, కేటాయించిన షెడ్యూల్ ప్రకారం జిల్లా అధికారులు, శాఖాధిపతులు, బ్యాంకు అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఈ శిబిరాలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలు, బ్యాంకింగ్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని బీమా, పెన్షన్ సదుపాయాలను పొందాలని ఈ ప్రకటన లో కలెక్టర్ కోరారు.

# టీ.జీ.పీ.ఎస్.సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు:పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు,

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,**

మెదక్ అక్టోబర్ 19 (విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ.జీ.పీ.ఎస్.సీ) ఆధ్వర్యంలో ఈ నెల 2 నిర్వహించనున్న కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు (సీబీటీ) పకడ్బ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. కాలు నియంత్రణ మండలిలో అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-× అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధి పరీక్షల నిర్వహణపై టీ.జీ.పీ.ఎస్.సీ చైర్మన్ బుర్రా వెంకటే సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత జిల్లాల కలెక్ట పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీ నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి పలు సూచనలు చేశా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్న జిల్లా కలె ప్రతిమా సింగ్ మాట్లాడుతూ,,మెదక్ జిల్లాలోని నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి లోపరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నెల 24న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-××) పోస్టులకు




మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని, ఉదయం 9.30 గంటలకు గేట్లు మూసివేస్తారని తెలిపారు. రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1 గంట నుంచి అనుమతిస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు గేట్లు మూసివేస్తారని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఈ సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, పుస్తకాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకెళ్లేందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు, కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరీక్షలను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏవో యూనస్, నర్సాపూర్ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.